

# ఊరు చివరి వైను షాపు

జే.సి.జేరి

నిదరలేసినా. రాత్రి యిప్పి పారేసిన లుంగీ చుట్టుకున్నా. కొక్కికి తగిలించిన షర్టు జేబిలో సెయిబెట్టి చూసిన. రెండు యాభైలు, యింకొన్ని పదినోట్లు తగిలినయ్. నోరు పుక్కిళించొచ్చి చొక్కా వేసుకున్నా.



తలుపుకి తాళంబెట్టి బైలుదేరిన.

నేనాడికి సేరుకునే కాడికి ఏడున్నరైంది. ఆతలికే షాపు తెరిసుంది. గవుర్నమెంటు రూలు పెకారం అయితే ఎనిమిదయినాకే తెరవాల. ఆ రోజు ఆదివోరం. అదీగాక వూరి కొసానుంది ఈ షాపు. ఎవుడూ సెకింగుకి రాడు ఒకేళ వొచ్చినా పోయేదేం లేదు. ఆడి సేతిలో ఒక క్వార్టరో ఆఫో పెడితే సరిపాయె. రెండు గుక్కలు నోటు కొట్టేసి సక్కాబోతాడు.

నేనెళ్లేసరికే వొకళ్లిద్దరు సరుకు కొనుక్కుని షాపెనక్కిబోతా వుండారు.

ఒక క్వార్టరు రమ్ము కొనుక్కుని రేకుల షెడ్డు బారులోకి దూరినా. చెక్క టేబిలు ముందున్న ప్లాస్టిక్కు కురిసీలో కూసుని ఆ యవ్వ కోసరం అటూ యిటూ చూసిన.

మామూలుగయితే నేనొచ్చేతలికి రాతిరి తాగి పారేసిన సీసాలు, ప్లాస్టిక్కు గళాసులు, సిగరెట్టుపీకలు, సెత్తా సెదారం అంతా వూడ్చి శుబ్రం సేస్తా కనిపిస్తాది ఆ యవ్వ. ఇయ్యాళెందుకో కనబల్లా. ఇంకా రాలేదు గామాల. మరయితే నేలంతా శుబ్రంగా వుందే! నేనిట్టా అనుకుంటావుంటే ఒక పిలగాడు - పదిపన్నెండేళ్లుంటాయేమో- ఎవురికో సిగరెట్టు పేకెట్టు తెచ్చిస్తావుండాడు.

''అబ్బయ్యా! ఇట్టారా'' అని పిలిసా.

అరనిక్కరు, గీరలచొక్కా, నూనెబెట్టి శుభ్రంగా దువ్వుకున్న క్రాపు. నేనడక్కముందే గాజు గళాసు శుబ్రంగా కడిగి నా ముందుల బెట్టినాడు. రమ్ము బాటిలు చేతికి తీసుకుని మూత యిప్పబోయినాడు. టపీమని లాక్కున్నా. ఏందన్నట్టు బిత్తరపోయి చూసినాడు.

''దీని మూత నేనే సాయంగా యిప్పాల. సాయంగా గళాసు వొంపుకోవాల. గళాసు

పైకెత్తి గుటకేయాల. అప్పుడే మందు మజా తెలుస్తాది నాకు. తెల్సిందా?'' అన్నా.

చిన్నగా నవ్వుతా తలాడించాడు.

'' ఈడ ఒక అవ్వ వుండేది. కనిపించట్లేదే?'' అనడిగా.

''మా యవ్వే సార్ ఆయమ్మ పదిరోజులైంది పడకదిగి. దగ్గు ఆయాసం, జొరం, ఇంకా యేందేందో. అందుకే సార్ నేనొస్తున్నా పన్లోకి'' చెప్పేడు.

అప్పుడు గ్యాపకమొచ్చింది నాకు. నేనీడకొచ్చి పద్దినాలకి పైనయింది. అయిదారు బాదుకి పోయిన జీతం తెచ్చుకోటాన్కి. ఆడ నాల్గు దినాలుండి నెల్లూరి మూలాపేటకి బోయినా మా సిన్నాయన కొడుకు మాల కొండని చూసి రావటానికి. నిన్న నే మల్లా ఈ వూరికి తిరిగొస్త.

''ఇంకేమన్నా కావాలాసార్?''

''మల్లా పిలుస్తాలే, నువ్వెల్లు'' అని సీసా మూత తీసి గళాసులోకి వొంపుకున్నా.

ఈ పిలగాణ్ణి చూస్తాంటే నా కొడుకుని చూసినట్టుండాది. ఇదే యెత్తు, ఇదే పొడుగు. ఈపాటికి అయిదరాబాదులో ఆల్లింట్లో కంప్యూటరు గేమ్సు ఆడుకుంటా వుంటాడు. ఇస్కూలున్నట్టయితే యిస్త్రీ సేసిన యూనిఫారం తొడుక్కుని పుస్తకాల బేగు వొళ్లో బెట్టుకుని యిస్కూలు బస్సులో కూకుని పోతా వుంటాడు. ఎచ్చెచ్చంగా కడుపులోకి దిగతా వుంది రమ్ము. సినసిన్నంగా తల్లోకి ఎక్కతా వుంది కిక్కు.

జేబి తడంకున్నా. అగ్గిపెట్టె తగిల్నాది గాని అసల్ది కనబళ్లా. మెడవెనక్కి తిప్పి చూసినా. ఓపెనర్‌తో యెవురికో బీరుబాటిలు మూత తీస్తా కనబడ్డాడు ఆ పిలగాడు.

''అబ్బియ్యా!''

''సార్.... ఒస్తాండాసార్''

జేబిలోంచి ఒక నోటుతీసిచ్చి ''బీడీలు తీస్కొస్తవా'' అన్నా.

''ఎన్ని సార్?''

''ఎన్నొస్తే అన్ని''

''సార్! నేనొకటడిగేదాసార్? కోపం రాదు కదా?'' నవ్వుతా అన్నాడు.

''ఒకటేంది. వొందడుగు.''

''ఇంత ఖర్చుబెట్టి యిది తాగుతుండారు గదా, మరి బీడీలు తెమ్మంటారేంది సార్?''

సెప్పాల్నా వొద్దా అని గుంజాటన పడినా.

''ముందు బీడీలు తీస్కురాపో''

''సరేసార్'' అని కదలబోతుంటే ''గణేష్ బీడీలు, అయ్యి లేకుంటే గవర్నరు బీడీలు. తెల్సిందా'' అన్జెప్పినా.

అప్పుడప్పుడు సెత్త సినిమాల్లో కూడా మనసుకి అత్తుకునే కొన్ని మంచి సీనులు, డయలాగులు వుంటాయిగదా, అట్టాగే నా జీయితంలో జరిగిపోయిన సంగతులు తలకాయలో తిరుగుతుండాయి.

సచ్చి ఏలోకానుండాడోగాని మా నాయన. పొయ్యేవాడు గమ్మున బోకుండా నన్ను దగ్గరికి పిల్సినాడు-

''ఒరే నారాయణా! ఫైనల్‌గా సెపతుండా నా మాటినుకో. ఈ ఇల్లు, బూమి, తోట అంతా నా సోర్జితం. నా కళ్లముందరే నువ్వట్టా సెడిపోతాంటే సూల్లేకున్నారా. అందుకే సెపుతుండా, నువ్వు గనక సత్తెవతిని సేసుకున్నావంటే ఇదంతా నీదవుతాది. లేకుంటే అంతా దానికే. అట్టా అని ఈలునామా రాసి మీ మేనత్తకిచ్చినా. ఇగ నీయిస్టం సామీ'' అనేసి పోవాల్నా?

ఏం లేకపోయినా బతకొచ్చుగాని ఏగాణీ లేకుండా బతకలేం గదా.

అందుకని మా ముసిలోడి మాటపెకారం సత్తెమ్మ మెళ్లో తాళికట్టిపారేసినా. సెప్పొద్దూ! ఆ



## సంతకం పెట్టను

కరణ్‌జోహార్ సినిమాలో నటిస్తున్నప్పటి నుంచి లారాదత్తా గాలిలో తేలిపోతూ వుంది. కరణ్ కూడా ఈసారి తన పంథాను మార్చుకున్నాడు. థ్రిల్లర్ మూవీ తీస్తున్నాడు. 'బట్టలిప్పడమే ఎక్స్‌పోజింగ్ అంటే నేనొప్పుకోను. నేనెప్పుడూ చీప్ ట్రిక్స్ వాడదలుచుకోలేదు. నటనలో ఎక్స్‌పోజింగ్ ఒక భాగంగా ఉండాలి. ఇక మిగిలినవాళ్ళకంటే నేనెందుకు వెనుకబడి వున్నానంటే స్క్రిప్ట్ పూర్తిగా చదవకుండా, చేతిలో పెన్నుంది కదాని అగ్రిమెంట్లపై సంతకం పెట్టే అలవాటు నాకు లేదు కాబట్టి'' అంటోంది లారా.

మూణ్ణాళ్ల మనుగడుపుల్లో సొర్గసుకాలే సూపించి నాది సత్తెవతి.

''మా నాయన రాసిపెట్టి పోయిన ఆ ఈలు నామా యిట్టా నామొగాన పారెయ్ అత్తా'' అనడి గినా నాలుగోనాడు.

''ఎందుకురా?'' అంది కల్లెగరేస్తా.

''ఎందకేంది. నా ఆస్తిపాస్తుల సంగతి నేను చూసుకోవద్దా?'' అన్నా.

''ఇంకా నీ ఆస్తి పాస్తులేంది? నువ్వు బాగు పడాలజెప్పి వద్దంటున్నా వినకుండా అంతా మా సత్యవతి పేర్న రాసి పెట్టిపోయినాడు కదా మీ నాయన. అంతేకాదు. నిన్ను బాగుచేసి మంచి దారిన పెట్టే బాధ్యత కూడా మానెత్తిమీదే పెట్టి పోయాడు కదా'' అంది మేనత్త.

''నేన్నమ్మను'' అని అరిసినా.

ఎంటనే ఈదిలో వుండే యిస్కూలు అయ్య వార్ని పిలిపించినాది. ఆయన చేతే ఈలునామా సదివి యినిపించినాది. ఆ అయ్యోరి మింద నాకు బలే నమ్మకం. శానా మంచోడు. మంచోడు గనకే ముప్పై సంవత్సరాలుగా అయిదోక్లాసు అయ్యోరి గానే వుండిపోయినాడు.

''చూడయ్యా అల్లుడూ! మా సత్యవతి చాలా తెలివైన పిల్ల. దాని మాట ప్రకారం నడుచుకున్నా వంటే నువ్వు తప్పకుండా బాగుపడతావు'' అంటూ నీతులు బోధించడం మొదలుపెట్టినాది మేనత్త.

నాకు నవ్వొగలా.


ఒకరి మాటిని మనిసిబాగుపడేట్టుంటే ఈ పెపంచం ఎప్పుడో మారిపోయిండేది గదబ్బా! బుద్ధుడు, సోక్రటీసు, యేసుక్రీస్తు, గాంది మహాత్ముడు, రామాయినం, మగాభారతం, బాగవొతం, బైబిలు, బగవద్గీత యియ్యన్ని మనిసిని మార్చ గలిగినయా యేంది. తనకి తానుగా మారాలగాని. యింకోమనిసి వల్ల అవుతాదా సామీ? ఈడికి ఈ యిసయాలన్నీ ఎట్టా తెలుసబ్బా అనుకుంటుం డారా? పేపర్లో పన్జేసే మా బాలసుబ్రమణి ఒకసారి చెప్తాంటే యిని గ్యాపకం పెట్టుకున్నాలే.

కాలం జరిగిపోతావుంది. సత్తెమ్మ బి.ఎ. పాస యింది. టీచరు ట్రెయినింగు చేసింది. అయిదరా బాదులో అదేదో కిరస్తానీ యిస్కూల్లో టీచరమ్మ వుద్యోగం కూడా సంపాయించుకుంది. మాకో కొడుకుపుట్టేడు.

నేను మాత్రం మారలే. నా వల్లకాలా.

అయిదరాబాదు నాకసలు నచ్చలా. స్నేయితు ల్లేరు. పల్కరించే మనిసిలేడు. పెండ్లాంపక్కన తొంగోబోతే ''ఛీ.... పాడుకంపు. కల్తీ సారా తాగొచ్చినావా యేంది' అని నెట్టేసినాది.

నేను ఫుల్లుగా తాగేసి తూలతా వొస్తున్నానంట. అక్కనా పక్కనోల్లంతా నవ్వుకుంటున్నారంట. తనకి అగుమానంగా వుందంట. మా అబ్బాయ్య కూడా అసయ్యించుకున్నాడంట. ఇట్టాగయితే ఆడి బవిసెత్తు సెడిపోద్దంట. అందుకని నన్ను అయిదరాబాదిడిసి యెల్లిపొమ్మంది. తాళికట్టిన




కర్మానికి నెలకోపాలి వొచ్చి రెండు మూడ్రోజులుండి పోవచ్చంట. నాకర్సులగ్గాను నెల్నెలా ఎంతో కొంత నామొగాన పారేస్తదంట.

ఇదేదో బాగానే వుందనుకున్నా. ఆడోళ్లకి మాత్రమే అత్తపోరుంటాదనుకొంటే మొగోడి నయినా నాకు మా మేనత్తపోరు తప్పలా. ఏదయినా పని చూసుకోరాదా అని ఒకటే నస రోజూ. ఈ పోరు కూడా తప్పుద్ది గదా అని గప్‌చిప్‌గా ఈ వూరొచ్చేసినా....

బీడీలు, సిల్లర డబ్బులు తెచ్చి నా ముందుర బెట్టినాడు ఆ పిలగాడు.



''ఏమయ్యా నేను పదినిమిషాల స్పీచ్ రాసిమ్మంటే నువ్వు నలభై నిమిషాల స్పీచ్ రాస్తావా?'' సెక్రటరీపై మండిపడ్డాడు మంత్రి.

''సార్, నేను రాసింది పదినిమిషాలే, మీరు ఒరిజనల్‌తోపాటు మూడు జిరాక్స్ కాపీలు కూడా చదివిపడేసారు''

''సిల్లరుంచుకో'' అన్నా.

''అబ్బే వొద్దు సార్'' అన్నాడు మొగమాట పడతా.

నేనే ఆడి జేబిలో పడేసినా.

ఈ అబ్బయ్యని చూస్తాంటే నాకు నా సిన్నతనం గుర్తొస్తాండాది. అప్పుడు ఈ యాడే నాగ్గూడా. ఏడోక్లాసు సదూతాండ. ఎన్టీఆరోడి సినిమా చూసొచ్చి వొరాండాలో పండుకుని నిద్దరబో తుండా. అద్దరేతిరి కాడ అమ్మా నాయినా పండు కునే గదిలోపల్నించి అరుపులు కేకలు యినిపి స్తాండయి.

''ఎవురే ఆడు. సెప్తావా లేకపోతే గొంతుపిసికి సంపెయ్‌మంటావా?'' అరుస్తావుండాడు మా నాయన.

''ఒదులు... నన్నొదులు... నీకు దణ్ణంబెడతా'' బతిమాలతా యేడస్తావుంది మాయమ్మ.

''సెపువే... ఎవుడాడు?''

''నీ స్నేగితుడు తిరుమలయ్య''

''ఛూ.... నిన్నిప్పుడే నరికిపారేద్దును. కాని, నాకు జెయిలుకెల్లాలని లేదు. నా కొడుకు సూర్యనారాయణకోసరం నిన్నిడిసి పెడతండా. రేపు కోడికూసే యేళకి నువ్వీ వూళ్లో కనపడ కూడదు. తెల్సిందా?'' అని దభాల్న తలుపులు తోసుకుని ఈదిలోకి పోయినాడు నాయన.

మాయమ్మ యెక్కి యెక్కి ఏడుస్తావుండాది. మద్దెమద్దెన యేందో గొణుక్కుంటా వుండాది.

నాకు గుబులు గుబులుగా వుంది. దిగులు దిగులుగా వుంది. అగమానంగా వుంది. అసయ్యంగా వుంది. గెట్టిగా కళ్లుమూసుకున్నా. ''అమ్మా!'' అన్నా.

పరిగెత్తుకుంటా వొచ్చాడు ఆ పిలగాడు.

''ఏమైందిసార్?''

మందుబాటిలు కాళీ అయిపోయింది.

లుంగీతో మొగం తుడుచుకున్నా. యాభై రూపాయలనోటిచ్చి ''యింకో క్వార్టరు తీస్కురా పో'' అన్నా.

నా వంక అదోమాదిరిగా సూసి కదిల్నాడు.

రెండోసీసా తెరిసి రెండు గుటకలేసినా.

కళ్లు మూతలు పడుతుండాయి.

మాయమ్మ నాకాడికొచ్చింది.

''కన్నా'' అని నా నెత్తిమింద ముద్దు బెట్టుకొనింది. చెంపలు తడిమింది. నేను కదల్లా.

తలుపు తీసుకుని దొడ్లోకిపోయింది. అంతే! బాయిలో ఏదో దభ్‌మని పడిన సప్పుడిని వులిక్కిపడిలేసి కూకున్నా.

ఆయమ్మే దూకేసిందన్నారు.

కాదు. మా నాయనే తోసేసిండన్నారు–

ఆ రేత్తిరంతా నేన్నిదర బోలే. తెల్లవారు జామున మాయమ్మ మళ్లీ లేచొచ్చి ''కన్నా.... నారాయణా... నాకన్నా'' అని నన్ను పట్టుకుని కుదుపుతా వుంది. మెల్లిగా కళ్లు తెరిసినా. ఆ పిలగాడు... నా కొడుకు... నా కొడుకు లాంటోడు! టేబిలుమిందికి వొరిగిపోయిన నన్ను లేపతా వుండాడు.

''సార్! సార్... ఏంది సార్ యిది! పొద్దున్నే రెండు క్వార్టర్లు తాగేసారు. తింటాని కేమైనా తీస్కురానా సార్? ఇడ్లి, దోసె... పక్కనే హోటలుంది. తెమ్మంటారాసార్?''

''ఒద్దు నాయనా. ఇంటికిబోతా'' అని లేవ బోయినా.

కళ్లు తిరిగినయ్. ఒళ్లు తూలింది. బియ్యబ్బస్తా పడ్డట్టుగా దభీమని నేలమింద కూలబడినా. నే కూసున్న ప్లాస్టిక్కు కుర్చీ యెనక్కి పడిపోయింది. తలకాయలు తిప్పి అంతా నాకేసి యిసిత్రంగా చూస్తాండారు. ఎవురో యిద్దరు నా బుజాల కింద సెయ్యేసి పైకి లేపతా వుండారు. కుర్చీలో కూకోబెడ తాండారు.

బాదగా, జాలిగా చూస్తావుండాడు ఆ సిన్నోడు.

ఇన్ని సంవత్సరాల నా బతుకులో యెవురూ వొక్క సెణం కూడా నన్నట్టా సూసింది లేదు.

కొంచెం సోడా తాగినా. సోడాతోనే మొగం తుడుచుకున్నా. తేపొచ్చింది. చుట్టూ సూసినా– మళ్లీ మామూలుగా అంతా యెవురి పనిలో వాళ్లు మునిగిపోయుండారు.



## అయెషా సుత్తి

అయెషా టకియా ఇప్పుడిప్పుడే పైకొస్తున్న తార. అందుకే పత్రికల్లో ఒకటే ఫోజులిస్తూ, ఇంట ర్వ్యూలిచ్చిపడేస్తోంది. ''హాయిగా మాట్లాడేవా రిని నేనిష్టపడతాను, కపటత్వమంటే నాకు గిట్టదు, నా బలం మా అమ్మ, నా బలహీనత అందర్నీ నమ్మడం. నేను ప్రేమించేది నటనను, నాకంటూ బాయ్‌ఫ్రెండ్స్ ఎవరూ లేరు'' ఇలాంటి రొటీన్ సుత్తితో తల పగలగొడుతోంది. నటించి చూపించాలికాని, వూరికే మాట్లాడితే ఎవరు మాత్రం వింటారు.

''ఒరే అబ్బయ్యా! నేనంటే నీకెందుకయ్యా అంతయిది?''

''సార్. ఇక్కడికొచ్చే వాళ్లంతా నన్ను 'ఏయ్.... రేయ్... యిట్టారారా' అని పిలుస్తారేగాని ఒక్కరు కూడా ఇంత మంచిగా పల్కరించింది లేదుసార్.

ఆఖరికి మా నాయన కూడా నన్ను ప్రేమగా చూసిందిలేదు సార్.

ఈ ఎదురుగా వుండే లోకోషెడ్డులో పన్జేసే వాడు సార్ ఆయన. పొద్దున్నే ఇక్కడికొచ్చి తాగేవాడు. ఇప్పుడ యితే ఎనిమిదికి తెరవా లని రూలొచ్చిందిగాని అప్పుడు పొద్దున్నే ఆరింటికంతా తెరిచే వారుసార్ షాపు. బాగా తాగి తూలతా పనిలోకి పోయే వాడు. ఎంతకాలం సాగుద్ది సార్? పనిలోంచి తీసేసారు. మా అమ్మ అయిదార్రిళ్లలో పాచిపనికి చేరిం ది. ఆమెని కొట్టి ఆ డబ్బులు కూడా తీసేసుకునేవాడు మా నాయన.

ఒక రాత్రి ఎవరికీ చెప్ప కుండా ఎక్కడికో వెళ్లిపో యింది మా అమ్మ. మళ్లీ కనిపించలా.

ఆర్నెల్లు తిరిగేసరికి ఆ రైలు కట్టమీద నెత్తురు వాంతులు చేసుకుని చచ్చిపోయాడు మా నాయన. ఇట్టా పొద్దునే తాగ బాకండి సార్'' అంటూ చొక్కాతో కళ్లు తుడుచుకున్నాడు ఆ పిల గాడు.

ఒరే అబ్బయ్యా! రేపు మీ యవ్వ సచ్చిపోతే నీ గతేం కానురా?బతుకంతా ఈ బ్రాంది షాపులో ఈ తాగుబోతుల మద్దెన గడిపేస్తావా ఏంది? ఒద్దునాయనా. నువ్వు సదూకోవాల. గొప్పోడివి కావాల. నిన్ను బాగా సదివిస్తా. నా దగ్గరే పెట్టుకుంటా. ఇట్టా ఎన్నో సెప్పాలనుకున్నా.

గొంతుపెగల్లా. అయినా తాగుబోతోడు మాటల్ని యెవురు నమ్ముతారు గనక.

కడుపులో ఎవురో సెయిబెట్టి కెలకతా వున్నట్టుంది. నోటికి సెయ్యి అడ్డం బెట్టుకున్నా.

''సార్! ఏమైంది సార్? వాంతొచ్చేట్టుందా. నిమ్మకాయ నములుతారా సార్'' అడగతా వుండాడు.

''ఒద్దు. ఏదయినా ఆటో పిల్సుకురా. ఇంటికి పోతా''

''ఒక్కరే పోగల్రా సార్?''

రేపట్నించి ఈ మందు మానెయ్యాల. సత్తెపెమానంగా మానెయ్యాల. ఎవురి మిందన్నా ఒట్టేసుకోవాల. ఎవురి మీదేస్తే యెవురూరు కుంటారు? అందుకని నా మీద నేనే ఒట్టేసుకున్నా.

మర్సిపోకుండా రేపు నాకు గ్యాపకం సెయ్యండి సామీ!

★